# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

బుధవారం, ఆగస్టు 23, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## కట్టా రామచంద్రారెడ్డి, మల్లా రాజిరెడ్డి క్షేమమే

**చర్ల/మంథని/ హైదరాబాద్:** మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యులు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ వికల్ప్ క్షేమంగా ఉన్నారని, వారు మృతి చెందారంటూ వచ్చిన కథనాల్లో నిజం లేదని మావోయిస్టు పార్టీ దండకారణ్య ఉత్తర సబ్ జోనల్ బ్యూరో అధికార ప్రతినిధి మంగ్లీ పేర్కొన్నారు. ఇది తమ పార్టీకి వ్యతిరేకంగా పాలకవర్గాలు చేపట్టిన మానసిక యుద్ధంలో భాగమేనని పేర్కొంటూ ఆమె పేరిట మంగళవారం మీడియాకు లేఖ విడుదల చేశారు. మల్లా రాజిరెడ్డి, కట్టా రామచంద్రారెడ్డి మరణించినట్లుగా ఈనెల 19న తెలుగు, హిందీ దినపత్రికల్లో వచ్చిన అబద్ధపు కథనాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆ ఇద్దరు నేతలు క్షేమంగా, సురక్షితంగా ఉన్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో వాళ్ల క్షేమ సమాచారం కోసం ఆతృతంగా ఎదురుచూస్తున్న విప్లవ ప్రజానీకం, సంస్థలు, వారి కుటుంబీకులు, బంధుమిత్రులకు తెలియజేస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

# అసంతృప్తులకు ప్రతిపక్షాల గాలం

**టికెట్ దక్కని బీఆర్ఎస్ సిట్టింగ్‌లు, ఆశావహుల్లో తీవ్ర నిరాశ**
**బహిరంగంగానే అసమ్మతి వ్యక్తం చేస్తున్న పలువురు నేతలు**
**పోటీ కోసం ప్రత్యామ్నాయం వైపు చూస్తున్న కొందరు**
**ఓవైపు వీరిని బుజ్జగించేందుకు, వినకుంటే వేటు వేసేందుకు బీఆర్ఎస్ యత్నాలు**
**'అసంతృప్త' నేతలతో హరీశ్, ఇతర సీనియర్ల చర్చలు**
**మరోవైపు ఇలాంటి వారికి గాలం వేసేందుకు కాంగ్రెస్ వ్యూహాలు**
**రాష్ట్రవ్యాప్తంగా 50 నియోజకవర్గాల్లోని అసమ్మతి నేతలపై దృష్టి**
**తుమ్మల, రాజయ్య, వీరేశం వంటి నేతలతో ఇప్పటికే మంతనాలు షురూ!**
**ద్వితీయ శ్రేణి నేతలకూ ఆఫర్లు..**
**జిల్లాల నేతలకు బాధ్యతలు**
**బీఆర్ఎస్ అసంతృప్తులను చేర్చుకోవడంపై బీజేపీ ఫోకస్**
**బీఎస్పీ, ఇతర పక్షాలూ తెరపైకి..**
**పలువురు నేతలతో చర్చలు**




స్టేషన్‌ఘన్‌పూర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద సాష్టాంగ నమస్కారం చేసి రోదిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

మంగళవారం తనను కలసిన కార్యకర్తల వద్ద కంటతడి పెడుతున్న ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్

**హైదరాబాద్:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం సీఎం కేసీఆర్ ముందుగానే బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాను విడుదల చేయడం రాష్ట్రంలో కాక రేపుతోంది. మూడు ప్రధాన రాజకీయపార్టీల్లోనూ వేడి పుట్టిస్తోంది. బీఆర్ఎస్‌లో టికెట్ దక్కని ఆశావహులు అసమ్మతి రాగం ఎత్తుకోగా.. వారిని బుజ్జగించేందుకు బీఆర్ఎస్ కీలక నేతల యత్నాలు ఓవైపు.. ఇలాంటి వారికి గాలం వేసి, తమ తరఫున బరిలోకి దింపేందుకు ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ ఇతర పార్టీల ప్రయత్నాలు మరోవైపు.. రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. బీఆర్ఎస్ టికెట్ దక్కని కొందరు నేతలు బహిరంగంగా అసంతృప్తి వ్యక్తి చేస్తుండగా.. మరికొందరు అంతర్గతంగా ఇతర పార్టీలతో మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఏయే నేతలు ఏ పార్టీ వైపు వెళ్తారనేది చర్చనీయాంశంగా మారింది.

### ప్రత్యామ్నాయంపై అసంతృప్తుల లెక్కలు

ఉద్యమకాలం నుంచి పార్టీలో పనిచేస్తూ టికెట్లు ఆశిస్తున్నవారు, వివిధ సందర్భాల్లో బీఆర్ఎస్ గూటికి చేరినవారితో సుమారు 40కిపైగా నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ బహుళ నాయకత్వ సమస్యను ఎదుర్కొంటోంది. అలాంటి నేతల్లో ప్రస్తుతం టికెట్ దక్కనివారు తమ రాజకీయ భవిష్యత్తు, ప్రత్యామ్నాయ అవకాశాలపై దృష్టి సారిస్తున్నారు. టికెట్ల కేటాయింపుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ తమ రాజకీయ భవిష్యత్తుపై అనుచరులతో సమాలోచనలు చేస్తున్నారు. అవకాశం దక్కనిచోట ఎందుకు ఉండాలని, ఇతర పార్టీల్లోకి వెళదామని అనుచరులు నేతలపై ఒత్తిడి తెస్తున్నారు. దీనితో ఏ పార్టీలో చేరితే ఏ మేర ప్రయోజనం ఉంటుందన్న దానిపై అసంతృప్తులు అంచనాలు వేసుకుంటున్నారు. ఇలాంటి నేతలతో కాంగ్రెస్, బీజేపీ కీలక నేతలు ఇప్పటికే మంతనాలు ప్రారంభించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలతో విభేదిస్తున్న ద్వితీయ శ్రేణి నాయకులను కూడా పార్టీలో చేరాలని ఆహ్వానిస్తున్నారు.

### ఎవరెవరు.. ఏ దిశగా?

బీఆర్ఎస్ టికెట్ దక్కని ఏడుగురు సిట్టింగ్‌లలో ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ కాంగ్రెస్ గూటికి చేరుకోవడం దాదాపు ఖాయమైంది. మిగతా సిట్టింగ్‌లలో బాపూరావు రాథోడ్, తాటికొండ రాజయ్య, ఆత్రం సక్కు, రాములు నాయక్ పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ప్రకటనలు చేశారు. కానీ ఎన్నికల షెడ్యూల్ వచ్చే నాటికి ఒకరిద్దరు పునరాలోచనలో పడే సూచనలు కనిపిస్తున్నాయని రాజకీయ వర్గాలు చెప్తున్నాయి. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అనుచరులు - 2వ పేజీలో



## మా తడాఖా చూపిస్తాం

**బీఆర్ఎస్ ఓటమే లక్ష్యంగా పనిచేస్తామని సీపీఐ, సీపీఎం ప్రకటన**
**కేసీఆర్ మిత్రధర్మాన్ని పాటించకుండా ఏకపక్షంగా వ్యవహరించారు**
**రాజకీయం అంటనే మోసమనే నిర్వచనం ఇచ్చారు**
**బీజేపీతో బీఆర్ఎస్‌కు సఖ్యత ఏర్పడిందన్న అనుమానాలు**
**లెఫ్ట్ పొత్తు లేకుంటే 4,5 శాతం ఓట్లు తక్కువగా పడతాయని వ్యాఖ్య**
**బీజేపీ వ్యతిరేక పార్టీలతో పొత్తులుంటాయని వెల్లడి**

**హైదరాబాద్:** సీఎం కేసీఆర్ రాజకీయం అంటేనే మోసమనే నిర్వచనం ఇచ్చారని, మిత్ర ధర్మాన్ని పాటించకుండా ఏకపక్షంగా వ్యవహరించారని వామపక్షాలు మండిపడ్డాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించాయి. "సీఎం కేసీఆర్ నిర్ణయంతో మాకేం నష్టంలేదు. నష్టపోయేది కేసీఆరే. బీజేపీతో బీఆర్ఎస్‌కు సఖ్యత ఏర్పడింది. బీజేపీ అండ ఉంటే చాలనుకుంటోంది. మునుగోడు ఎన్నికల సమయంలో బీజేపీ ప్రమాదమని చెప్పారు. మరిప్పుడు బీజేపీ ప్రమాదం కాదా? మిత్రధర్మం పాటించరా? కేసీఆర్ దీనికి సమాధానం చెప్పాలి. వామపక్షాలు లేకపోతే మునుగోడులో బీఆర్ఎస్ ఏమయ్యేది? ఆ ఎన్నికల్లో కేసీఆరే మా అండ కోరారు. తర్వాత కూడా వామపక్షాలు మిత్రపక్షాలని చెప్పారు. ఇప్పుడు ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు. ఇది ఊహించని పరిణామం. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో సీపీఐ, సీపీఎంలు నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి. కమ్యూనిస్టుల సత్తా ఏంటో చూపిస్తాం" అని వామపక్షాల నేతలు ప్రకటించారు. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ 115 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించడం, పొత్తు మాట ఇంకెక్కడిదని స్పష్టం చేయడంతో కంగుతిన్న సీపీఐ, సీపీఎం నేతలు.. మంగళవారం వేర్వేరుగా, తర్వాత ఉమ్మడిగా సమావేశమయ్యారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి - మిగతా 2వ పేజీలో



## కేసీఆర్ గీసిన గీత దాటను

**బోరున విలపించిన ఎమ్మెల్యే రాజయ్య**
**అంబేడ్కర్ విగ్రహం వద్ద కన్నీరుమున్నీరు**

**స్టేషన్‌ఘన్‌పూర్:** బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్పటినుంచి ఇప్పటివరకు పార్టీ అధినేత, సీఎం కేసీఆర్‌కు వీర విధేయుడిగా ఉన్నానని, ఆయన గీసిన గీత దాటేది లేదని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. రాజయ్యకు టికెట్ రాని నేపథ్యంలో జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఆయన వర్గీయులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం పెద్ద ఎత్తున తరలివచ్చారు. వారిని చూసిన రాజయ్య ఒక్కసారిగా భావోద్వేగానికి గురై బోరున విలపించారు. దీంతో ఆయన వర్గీయులు కొందరు కంటతడి పెడుతూ రాజయ్యకు అనుకూలంగా నినాదాలు చేశారు. తర్వాత పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఎమ్మెల్యే కన్నీరుమున్నీరయ్యారు. ఒకదశలో క్యాంపు కార్యాలయంలో కిందపడి, మోకరిల్లి విలపించారు. దీంతో పక్కనే

- మిగతా 2వ పేజీలో

# మైనంపల్లికి ప్రత్యామ్నాయం!

**హైదరాబాద్:** వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల ప్రకటన నేపథ్యంలో పలు నియోజకవర్గాల్లో వ్యక్తమవుతున్న అసంతృప్తిపై బీఆర్ఎస్ అధిష్టానం దృష్టి పెట్టింది. అలాంటి వారిపై కఠినంగానే వ్యవహరించాలని భావిస్తోంది. అసంతృప్తి, అసమ్మతి పేరిట పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ధిక్కార స్వరం వినిపిస్తే వేటు వేయడానికి కూడా వెనుకాడేది లేదన్న సంకేతాలను ఇస్తోంది. ఈ సమయంలో మల్కాజిగిరి శాసనసభ్యుడు మైనంపల్లి హన్మంతరావు మంగళవారం సైతం.. తన కుమారునికి మెదక్ టికెట్ విషయంలో తాను పార్టీపై కాని, సీఎంపై కానీ ఎలాంటి వ్యతిరేక వ్యాఖ్యలు చేయలేదని అంటూనే తనను ఎవరు టచ్ చేసినా వారిని వదిలే ప్రసక్తే లేదంటూ మాట్లాడడం, హైదరాబాద్ వెళ్లాక కార్యాచరణ ప్రకటిస్తానంటూ

**మల్కాజిగిరి తెరమీదకు మర్రి, శంభీపూర్ రాజు తదితరుల పేర్లు**
**మైనంపల్లిపై వేటుకు రంగం సిద్ధం!**

వ్యాఖ్యానించడాన్ని పార్టీ అధిష్ఠానం తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిసింది. మైనంపల్లికి వ్యతిరేకంగా ఇప్పటికే పలువురు పార్టీ నాయకులు గళం విప్పిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో మైనంపల్లిపై వేటుకు రంగం సిద్ధం చేయడం, అదే సమయంలో ఆయన స్థానంలో ప్రత్యామ్నాయం సంబంధిత అంశాలను కేసీఆర్ పరిశీలిస్తున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. ఇక టికెట్లు రాక అసంతృప్తితో ఉన్న ఇతర నేతలను సాధ్యమైనంత వరకు బుజ్జగించే యత్నాలు చేస్తూనే, పార్టీ గీత దాటి వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

### తెరపైకి కొత్తపేర్లు

మైనంపల్లి స్థానంలో ఇతరులకు టికెట్ కేటాయించేందుకు పార్టీ సన్నద్ధమవుతోందనే వార్తల నేపథ్యంలో కొత్త పేర్లు తెరమీదకు వస్తున్నాయి. శాసనమండలి సభ్యుడు శంభీపూర్ రాజు, పార్టీ మల్కాజిగిరి పార్లమెంటు ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి పేర్లు ప్రధానంగా పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. బీఆర్ఎస్ కార్మిక విభాగం నేత, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత భర్త మోతె శోభన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి కోడలు

## అత్యాచారం ఘటనపై గవర్నర్ ఆగ్రహం

**48 గంటల్లోగా నివేదిక ఇవ్వండి**

**హైదరాబాద్:** రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని మీర్‌పేట పోలీసు స్టేషన్ పరిధిలోని నందనవనం కాలనీలో 16 ఏళ్ల బాలిక ఇంట్లోకి ముగ్గురు వ్యక్తులు చొరబడి సామూహిక అత్యాచారం జరపడంపై గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై 48 గంటల్లోగా నివేదిక సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, పోలీసు కమిషనర్‌ను ఆదేశించారు.

2లో

## మద్యం దుకాణాదారులు నిబంధనలు పాటించాలి

**దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి: ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

**హైదరాబాద్:** మద్యం దుకాణాలు దక్కించుకున్న వారందరూ ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ రూపొందించిన నిబంధనలు పాటించాలని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. ఎక్సైజ్‌శాఖపై మంగళవారం అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. మద్యం దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు

2లో

## సీఎం ప్రకటన సరైంది కాదు

**తప్పుపట్టిన ఐజేయూ, టీయూడబ్ల్యూజే**

**లక్డీకాపూల్ (హైదరాబాద్):** జర్నలిస్టులకు త్వరలో ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామనీ, అయితే ప్రభుత్వంపై విమర్శనాత్మక కథనాలు ఇస్తున్న మీడియా సంస్థల్లో పనిచేసే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను ఇచ్చేది లేదని ప్రకటించడం మాత్రం ఏ విధంగానూ సమర్థనీయం కాదని ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీనివాస్ రెడ్డి, వై.నరేందర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే) అధ్యక్ష, ప్రధాన

2లో



## రూ. 2 లక్షల పంట రుణాలు తీసుకోండి.. మాఫీ చేస్తాం

**టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి భరోసా**
**కాంగ్రెస్‌లో చేరిన చేవెళ్ల బీఆర్ఎస్, బీజేపీ నేతలు**

**హైదరాబాద్:** రైతులు బ్యాంకుల నుంచి రెండు లక్షల రూపాయల వరకు పంట రుణాలు తీసుకోవాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆ విధంగా తీసుకున్న రుణాలను తాము అధికారంలోకి రాగానే మాఫీ చేస్తామని భరోసా ఇచ్చారు. రైతు సంక్షేమం కోసం తమ పార్టీ కట్టుబడి ఉందన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలోని శంకర్‌పల్లికి చెందిన పలువురు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి

- మిగతా 2వ పేజీలో

# మహిళలకు 33% సీట్లు కేటాయింపు వార్

## మీ నాన్నను ఎందుకు అడగలేదు?

**కవితను ప్రశ్నించిన డీకే అరుణ**



**హైదరాబాద్:** చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కావాలని ఢిల్లీలో దొంగ దీక్ష చేసిన కవిత రాష్ట్రంలో మహిళలకు 33% సీట్లు ఇవ్వలేదని తండ్రిని ఎందుకు అడగట్లేదని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ నిలదీశారు. లిక్కర్ కేసును దారి మళ్లించేందుకే కవిత దీక్ష చేశారని, మహిళా బిల్లును చించేసిన పార్టీలతో కలిసి వెళ్లారని మండిపడ్డారు. బీజేపీ

2లో

## ప్రగతిభవన్ వద్ద ధర్నాకు సిద్ధమేనా?

**కవితకు స్రవంతి సవాల్**



**హైదరాబాద్:** బీఆర్ఎస్‌లో 33% మహిళలకు టికెట్ల కేటాయింపు కోసం ప్రగతిభవన్ వద్ద ధర్నా చేసేందుకు ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత సిద్ధమేనా అని టీపీసీసీ అధికార ప్రతినిధి, మునుగోడు కాంగ్రెస్ నేత పాల్వాయి స్రవంతి సవాల్ విసిరారు. కల్వకుంట్ల కవితకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే తన తండ్రిపై పోరాటానికి సిద్ధం కావాలని కాంగ్రెస్ మహిళా

2లో

## ఎమ్మెల్సీ కవితపై వైఎస్ షర్మిల సెటైర్

**ట్విట్టర్ వేదికగా 'బీ ది ఛేంజ్ యు వాంట్ టూ సీ' అంటూ సలహా**



**హైదరాబాద్:** 'బీ ది ఛేంజ్ యు వాంట్ టూ సీ'అంటూ 33% మహిళా రిజర్వేషన్లపై ఎమ్మెల్సీ కవితకు వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సలహా ఇచ్చారు. నిజంగా కవితకు మహిళా రిజర్వేషన్లపై గౌరవం ఉంటే..రానున్న ఎన్నికల్లో 33% అమలు చేయించాలని మంగళ వారం ఆమె ట్విట్టర్ వేదికగా డిమాండ్

2లో

## కాంగ్రెస్, బీజేపీలు ఎన్నిసీట్లిస్తాయో చూస్తాం

**ఆ పార్టీలది ద్వంద్వ వైఖరి: కవిత**



**హైదరాబాద్:** అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌లు మహిళలకు ఎన్ని టికెట్లు కేటాయిస్తాయో చూస్తామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీలు ద్వంద్వ వైఖరి అనుసరిస్తున్నాయని ఆమె ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ టికెట్ల పంపిణీలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వలేదని బీజేపీ రాష్ట్ర

2లో